LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM  Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు   సంపుటి : 72   సంచిక : 20   18.5.2001   శుక్రవారం   12 పేజీలు   విడిప్రతి : రూ.2.00లు   జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

అధునాతన, అందమైన డిజైన్ల కొరకు విచ్చేయండి
KJ KRISHNA JEWELLERY
(CENTRALLY AIR-CONDITIONED)
CHINNA BAZAAR, NELLORE-1, Ph: 327531, 324680

## రాజుకుంటున్న తెలంగాణ నిప్పు

ప్రత్యేక తెలంగాణా కోరుతూ మాజీ డిప్యూటీ స్పీకర్ చంద్రశేఖరరావు ప్రారంభించిన వుద్యమం మెల్ల మెల్లగా ఉధృతమౌతున్నది. తొలిసారిగా ఆయన జరిపించిన కరీంనగర్ సభ దిగ్విజయం కావడంతో అందరి దృష్టి దీనిపై పడింది. సింహగర్జన పేరిట జరిపిన ఈ సభ ఇంత జనార్ణవమౌతుందని ఎవరూ వూహించలేదు. ఒక్క కరీంనగర్ నుంచి కాక మొత్తం తెలంగాణా జిల్లాలన్నిటి నుంచి జన సమీకరణ చేశారు. హాజరైన వారిలో యువకులు అధికంగా వుండడం నిర్వాహకులకు సంతోషం కల్గించింది.

చంద్రశేఖరరావు స్థాయికి ఇది చాలా పెద్ద సభ. సిద్దిపేటలో తప్ప నిన్న మొన్నటి వరకు ఆయన పేరు ఎవరికీ తెలియదు. ఎప్పుడు ఇటువంటి ప్రజా వుద్యమాలలో పాలుపంచుకున్న వాడు కాదు. మంత్రి పదవి కోసం అంగలార్చి, ఏడాదిన్నర సమయం వేచి చూసి, అది దక్కదని తేలిపోవడంతో, చంద్రబాబుపై కినుక పూని తెలుగుదేశం వదలి బయటకు వచ్చిన సగటు రాజకీయ వాది చంద్రశేఖరరావు. పార్టీ వదలడానికి ఏదో ఒక కారణం కావాలి కాబట్టి తెలంగాణా అనే కుంటి సాకు ఎంచుకున్నాడాయన. ఇది జరిగి నెల కూడా కాలేదు. అప్పుడే ఆయన సారధ్యంలో ఇంత పెద్ద బహిరంగ సభ జరగడం, దానికి జనం పోర్లి రావడం ఆశ్చర్యకరం.

తెలంగాణా ప్రజలలో తమకు అన్యాయం జరుగుతున్నదన్న భావన చాలా కాలం నుంచి వుంది. కృష్ణ, గోదావరి నీటి పారుదలతో కోస్తా ప్రాంతాలు సస్యశ్యామలం కావడం, ఆ రెండు నదులు ప్రవహించే తమ ప్రాంతం మాత్రం ఏడారి సదృశ్యంగా వుండడం వారిలో అసహనం కల్గిస్తున్నది. నక్సలైట్ల పుణ్యమా అని గత పదిహేను, ఇరవై ఏళ్లుగా తెలంగాణా జిల్లాలలో ఒక్క పరిశ్రమ కూడా నెలకొన లేదు. వున్నవి కూడా మూత పడ్డాయి. దానితో ఉపాధి సౌకర్యాలు కనుమరుగై పోయాయి. ప్రభుత్వ వుద్యోగాలకు చంద్రబాబు పూర్తిగా నామం పెట్టడంతో యువకులలో అసహనం పెరిగి పోతున్నది. ఈ దశలో ప్రత్యేక తెలంగాణా నినాదం విన్పింప చేయడం చంద్రశేఖరరావు అదృష్టం. ప్రత్యేక తెలంగాణా కోరికకు సంకేతంగా మారిపోయాడాయన. కరీంనగర్ సభ దిగ్విజయం కావడానికి కారణం అదే. ఉద్యమం ప్రారంభంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తొందరపడి మద్దతు ప్రకటించడం ఒక కీలక పరిణామం. బిజెపి కూడా గత కొన్నేళ్ల నుంచి తమ కార్యకర్తలను ఈ విషయంలో రెచ్చగొట్టి వుండడం గమనార్హం. చిన్న రాష్ట్రాలను తమ ఎన్నికల మానిఫెస్టోలోనే చేర్చారు

తొరవ 7వ పేజీలో

## పంచాయితీలకు కోర్టు ముప్పు!

రాష్ట్ర రాజకీయాలలో చంద్రబాబు కంటె తెలివైనవాడు లేడు; ఇక ముందు వస్తాడన్న ఆశ కూడా లేదు. తాను వేసే ప్రతి అడుగు, పన్నే ప్రతి పన్నాగం, తీసుకునే ప్రతి జాగ్రత్త మరొకరికి అంతుబట్టకుండా చూడడంలో చంద్ర బాబుకు చంద్రబాబే సాటి.

పంచాయతీ ఎన్నికల విషయంలో మరొకసారి రాజకీయ చాణక్యం వెల్లడైంది. సుప్రీంకోర్టు తీర్పు పాటిస్తే ఎన్నికలు జరిపించక తప్పదు; కాని ఎన్నికలకు ఇది ఎంత మాత్రం అనువైన సమయం కాదు; అట్లని తనకు తానుగా వాయిదా వేస్తే సుప్రీంకోర్టుకు కోపం వస్తుంది, తన చెంప ఛెళ్లు మంటుంది; ఎన్నికలు జరిపిస్తే తెలంగాణా వుద్యమం, గిట్టుబాటు ధరలపై రైతుల ఆందోళన వంటి సమస్యలు తనకు చేటు


### ఎన్నికల వాయిదాకు ముఖ్యమంత్రి నక్కజిత్తులు

తెచ్చే ప్రమాదం వుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలైతే సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఒక్కక్షణం ఆలస్యం చేయకుండా పోలింగ్ తేదీలు ప్రకటించి వుండేవి.

తొరవ 12వ పేజీలో

D.R. UTTHAMA DAYS INN
TRUNK ROAD, NELLORE - 3
PH : 317777 - 10 Lines
అయిదు రకాల డెజర్ట్స్ + Coca Cola
For Rs. 49/- only
18, 19, 20 తేదీలలో
సా. 5.00 - 9.00 గం.ల వరకు
Fruit Desserts

VR
CHILDREN'S ACADEMY
V.R. HIGH SCHOOL CAMPUS, NELLORE - 524 001.
An Institution with an Intuition ..
.. to bring up the children to live in a better world.



Affordable Fee Structure
Outstanding Educational Structure
ADMISSIONS START FROM 26-4-2001
LKG TO 10TH CLASS
Anam Vivekananda Reddy
Secretary & Correspondent
Y. Srinivasa Rao
Director

Registered : RN 1156 / 57
No. A.P. / VJA / 52 / 8 / 2000



## పంచాయితీ

మొదటి పేజీ తొరవ

చంద్రబాబు మాత్రం వెనుకబడిన తరగతుల జనాభా లెక్కల సేకరణ సాకు చూపించి ఇంత కాలం వెనక్కి నెట్టాడు. ఇప్పుడదీ పూర్తి అయ్యి పోయింది. ఇక ఎన్నికలకు సిద్ధం కావచ్చు అనుకుంటుండినారు రాజకీయ వాదులంతా. అంత సులభంగా పని జరిగిపోతే చంద్రబాబు మహిమ ఏమి వుంది? వున్నట్లుండి రాష్ట హైకోర్టులో ఒకటికి నాలుగు దావాలు దాఖలైనాయి. అన్నీ చట్టాన్ని ప్రశ్నించేవే. ఈ కేసులు విచారణకు వస్తే వాటి ఫలితం తేలేదాకా ఎన్నికలు జరపరాదని హైకోర్టు ఉత్తర్వులు చేస్తుందని అంచనా. చంద్రబాబుకు కావల్సింది అదే. తన చేతికి మట్టి అంటకుండా కాగల కార్యం కోర్టు చేత చేయించబోతున్నాడాయన.

ఈ కేసులలో తనకు ఎంత మాత్రం సంబంధం లేదని అమాయకత్వం నటిస్తూ ప్రకటనలు చేస్తున్నాడు ముఖ్యమంత్రి. కాని వీటిని దాఖలు చేసింది సీనియర్ అడ్వకేట్ రామచంద్రరావు. ఆయన చాలా ఖరీదైన న్యాయవాది. ఆయన చేత కేసు వేయించే స్థోమత ఈ నాలుగు కేసులు వేసిన వారిలో ఎంత మాత్రం కన్పించడం లేదు. కేసులలో పేర్లు ఒకరివి. వారి వెనుక వున్నవారు వేరొకరు అనేది అర్థమై పోతున్నది. తీరా వెనుక వుండి ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కల్గించవల్సిన అవసరం ఇప్పట్లో మరే రాజకీయ వాదికి లేదు. కాంగ్రెస్ వారు ఎన్నికలు జరిపించాలని కోర్టుకు ఎక్కిన సంగతి తెల్సిందే. తతిమా ప్రతిపక్షాల వారు కోర్టు ఖర్చు కోసం లక్షలు ఖర్చు పెట్టరు. ఏ కొంచెం ఆలోచించి చూసినా పరిస్థితి స్పష్టం. ఈ కేసుల సూత్రధారులు ఖచ్చితంగా తెలుగుదేశం నేతలే.

హైకోర్టు ద్వారా ఎన్నికల సస్పెన్షన్ జరిగితే సుప్రీంకోర్టు రాష్ట ప్రభుత్వాన్ని తప్పు పట్టలేదు. అంతగా అయితే హైకోర్టు వుత్తర్వులపై తన నిర్ణయం ప్రకటిస్తుంది తప్ప చంద్రబాబుకు చికాకు వుండదు. హైకోర్టు అడ్డంతో ఎన్నికల పీడ తప్పితే అదృష్టం. లేకుంటే తనకు వచ్చే నష్టం ఏమీ లేదు. ఒక ఛాన్స్ తీసుకుని చూడడం మంచిది అని ఈ ఎత్తు ఎత్తినట్లున్నాడు ముఖ్యమంత్రి.

ఈ ఎత్తు పాతదే చంద్రబాబుకు రాజకీయంగా ఉపశమనం దొరుకుతుంది కాని, స్థానిక సంస్థలకు సంబంధించి రాజకీయంగా నిర్దేశానికి మాత్రం తీవ్రమైన భంగం కల్గుతుంది. రాష్ట ప్రభుత్వాలు కుంటి సాకులు చూపించి పంచాయతి ఎన్నికలను నిల్పి వేస్తుండతం వల్లనే రాజ్యాంగాన్ని సవరించి మరీ ఎన్నికలకు కొన్ని నియమాలు నిర్ణయించారు. రాజ్యాంగ నియమాలను కూడా రాష్ట ప్రభుత్వాలు లెక్క పెట్టక పోతే ఇక రాజ్యాంగం ఎందుకు?

### జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరానికి | రూ.100లు |
| విదేశాలకు | రూ.750లు |


**రొయ్యలసాగుకు అనుకూలమైన పొలం అమ్మబడును**

నాయుడుపేట - కాళహస్తి రోడ్డులో నాయుడుపేటకు కిలోమీటర్ దూరంలోని పెన్నేపల్లి గ్రామంలో రొయ్యల సాగుకు అనుకూలమైన 10 యకరముల పొలం అమ్మబడును. బోరు నీటి వసతి కలదు. వివరాలకు

**ఫోన్: 040-3731294**

# రత్నం విద్యాసంస్థలు

నెల్లూరు. Ph : 336767, 321818

2001-2002 జూనియర్ ఇంటర్మీడియట్ (డే - స్కాలర్స్) కు అడ్మిషన్లు జరుగుచున్నవి.

**Bi.P.C.**
ఇంటర్‌తోపాటు, EAMCET, AFMC, BHU, AIIMS, JIPMER, CMC, Manipal, KCET

**M.P.C.**
ఇంటర్‌తోపాటు, EAMCET, IIT (JEE), IIIT, KCET, TCET, BITS (Pilani)

మొదలగు పోటీ పరీక్షలలో మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించడానికి అనుకూలమైన, ప్రణాళికాబద్ధమైన, మానసిక ఒత్తిడిలేని కోచింగ్ ఇవ్వబడును.

రెండు దశాబ్దాలుగా నెల్లూరుకే పరిమితమై, విద్యార్థుల విజయసాధనకు అంకితమైన "మీ"




**రత్నం విద్యాసంస్థలు**

**రత్నం జూనియర్ కాలేజి (డే స్కాలర్స్)**
హరనాథపురం. Ph: 321818, 321323

**Kora Junior College (Day Scholars)**
Saraswathi Nagar, Nellore. Ph: 321351, 321347




- అనుభవజ్ఞులైన మేటి అధ్యాపక బృందంచే విద్యాబోధన
- EAMCET మరియు INTER తరహా పరీక్షల నిర్వహణ.
- ప్రతినెల మొదటివారంలోనే ప్రోగ్రెస్ రిపోర్టు పంపుట.
- బాలికలకు ప్రత్యేక వ్యాను సౌకర్యం కలదు.

**గమనిక :** మా డే కాలేజి ఆఫీసులందు రూ.100లు చెల్లించి అప్లికేషన్, ప్రాస్పెక్టస్‌లను పొందవచ్చు.

కె. వేణుగోపాల్
డైరెక్టర్

**జూనియర్ ఇంటర్ క్లాసులు**
**ప్రారంభం 1-6-2001**

కె. వి. రత్నం
డైరెక్టర్

# శ్రీ భారతి జూనియర్ కళాశాల

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

రామలింగాపురం, నెల్లూరు. ☎ 329592, 320144 (O), 323301 (R)

- ఇంటర్ M.P.C., Bi.P.C. మరియు EAMCETలకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ శిక్షణ.
- 10వ తరగతిలో 500 మార్కుల కంటే ఎక్కువ వచ్చినవారికి ఫీజులో సగం రాయితీ.
- విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా విశాలమైన భవనములలో హాస్టల్ వసతి కలదు.
- బాలికలకు బస్సు, వ్యాను సౌకర్యము కలదు. (కోవూరు - నెల్లూరు).
- జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ అడ్మిషన్లకు ఆఫీసు నందు స్వయముగా సంప్రదించండి.

ప్రిన్సిపాల్ : కె. శ్రీనివాసులురెడ్డి (Mathematics)


... Printed at Zaminryot Press, Ph: 0861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.